**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.12-06-2018.**

# <u>మైనర్ బాలికను ప్రేమ పేరుతో పెళ్ళి చేసుకుంటానని నమ్మించి ఆమెను లోబరుచుకున్న కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పమిడిముక్కల పోలీస్‌స్టేషన్‌లో 2015వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.24/2015 సెక్షన్ 376 (2)(ఐ)(ఎన్), 366, 506 ఐ.పి.సి** మరియు సెక్షన్ 6 ఆఫ్ పోక్సో కేసులో నిందితుడైన పమిడిముక్కట మండలం, చోరగుడి గ్రామానికి చెందిన ములకలపల్లి పందు బాబు(22)కు ఈ రోజు అనగా ది.12.06.2018న 3వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు (ఏ.సి.బి. కోర్టు) వారు నిందితునకు 10 సం॥లు జైలు శిక్ష మరియు రూ.55,000/- జరిమానా విధించడం జరిగింది.

విచారణలో...కృష్ణా జిల్లా, పమిడిముక్కల మండలం, చోరగుడి గ్రామంలో నివసిస్తున్న మైనర్ బాలిక చోరగుడి ఉన్నత పాఠశాల నందు 10వ తరగతి చదువు చుండగా అదే గ్రామనికి చెందిన ములకలపల్లి పందు బాబు(22) ఆమెను గత రెండు సంవత్సరముల నుండి ఆమె వెంట పడుతూ ఆమెను ప్రేమిస్తున్నానని, నీవు లేక పోతే బ్రతకలేను అని తనను ప్రేమించక పోతే ఆమె తల్లి తండ్రులను చంపివేస్తానని బెదిరించి ఆమెను పలు సార్లు శారీరకంగా అనుభవవించి, తరువాత ఆమెను స్కూలు నుండి నిందితుడు తన మోటారు సైకిల్‌పై ఎక్కించుకుని అవనిగడ్డ తీసుకుని వెళ్ళి అక్కడ తనకు తెలిసిన లాయర్ గారితో మాట్లాడి ఆమెను పెళ్ళి చేసుకుంటాను అని చెప్పి తన మోటారు సైకిల్‌పై ఆమెను తీసుకుని వెళ్ళి, దారిలో పులి గడ్డ వంతెన డౌన్ క్రిందకు తీసుకునపి వెళ్ళి అక్కడ ఆమెను శారీరకంగా అనుభవించి ఆమెను ఆమె అమమ్మ ఇంటికి పంపివేసినాడు, అనంతరం ఆమె తన తల్లి దండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పగా ఆమె తండ్రి అయిన మేరుకు వర ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పమిడిముక్కల పోలీస్‌స్టేషన్ ఎ.ఎస్.ఐ శ్రీ యమ్.డి.గౌస్ కేసు నమోదు చేయగా, అప్పటి విజయవాడ ఈస్ట్ జోన్ ఏ.సి.పి శ్రీ అభిషేక్ మహంతి ఐ.పి.ఎస్ గారు కేసును దర్యాప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన పమిడిముక్కట మండలం, చోరగుడి గ్రామానికి చెందిన ములకలపల్లి పందు బాబు(22)పై కేసు నిరూపించ బడటంతో, 3 వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు (ఏ.సి.బి. కోర్టు) గారు, ఈ రోజు అనగా ది.12.06.2018న నిందితునకు 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.55,000 జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ దోనేపూడి సాంబశివ రావు గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 15 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---